




బుధవారం 15-4-2026 పేజీలు : 7

లోపలి పేజీల్లో



సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన

# మార్గం ఆదర్శనీయం..

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

మెదక్, ఏప్రిల్ 14 :

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిసందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను



# హత్యనా.. ప్రమాదమా..

## సంగారెడ్డిలో ఏఎస్ఐపైకి

## దూసుకెళ్లిన పోలీస్ వాహనం ప్రాణాలు కోల్పోయిన గోవింద్ నాయక్



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. విధి నిర్వహణలో ఉన్న ఒక ఏఎస్ఐ, తోటి సిబ్బంది నడుపుతున్న వాహనం ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయారు. మనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది ప్రమాదమా లేక కావాలని చేసిన హత్యా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

మిగతా 2లో...



## సేవకు గుర్తింపుగా దళిత

# సేవారత్న అవార్డులు

- అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక సత్కారం
- కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు

మిగతా 9లో...

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:

మెదక్ కలెక్టరేట్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్...

## గ్రామాల వారీగా ఇండ్ల గణనకు పక్కా ప్రణాళిక

-వెల్దుర్తి మండల కేంద్రంలో ఇండ్ల గణన ప్రక్రియ పరిశీలన

-వెల్దుర్తి తహసిల్దార్ టి శ్రీనివాస్ చారి



వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:

డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్, తెలంగాణ మరియు మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెన్సెస్ 2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల లెక్కింపు గణన ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ (చార్జ్ ఆఫీసర్) శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెల్దుర్తి...

మిగతా 3లో...

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి**



**జహీరాబాద్, ఏప్రిల్14(ప్రజా జ్యోతి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా మరియు దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొని యాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్య సంఘటిత శక్తి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవు తుందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యునూస్, సిడిసి చైర్మన్ ముబీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కౌన్సిలర్లు జమిలోద్దిన్, జాఫర్, అక్రం, జహంగీర్, అతిక్ అక్మాని, నిజాం, మాజీ వైస్ యం.పి.పి రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అక్తర్ గోరి, ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గోపాల్, ఇమామ్ పటేల్, బర్కత్, రాములు, పాండు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరము ఫలితాలలో సత్తా చాటిన మల్చల్మా విద్యార్థినీ



**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** ఇంటర్ మొదటి సంవత్సరము ఫలితాలలో మల్చల్మా గ్రామానికి చెందిన మఠం శ్రీనివాస్ స్వామి (జంగమ సమాజం తాలూకా అధ్యక్షులు) మొదటి కూతురు మఠం శరణ్య రాష్ట్ర స్థాయిలో అత్యదిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించి కాలేజీ లో అత్యధిక మార్కులు సాధించిదని అమ్మిన్ పూర్ శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కొని యాడారు. మా కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు మా తల్లి దండ్రుల ప్రోత్సాహమే నాకు స్ఫూర్తి నింపిందని విద్యార్థిని తెలిపారు. వచ్చే సంవత్సరము జరిగే ఆలిండియా నిట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాక్ సాధించి డాక్టర్ కావడమే నా లక్ష్యం అని విద్యార్థినీ తెలిపారు. మంచి మార్కులు సాధించిన మఠం శరణ్య ని, జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు జంగం చంద్రయ్య స్వామి,వీరేశం స్వామి, మల్లేశం స్వామి చంద్ర శేఖర్ స్వామి, నియోజకవర్గ వర్గ జంగమ సమాజం సభ్యులు పట్టణ అధ్యక్షులు శివ కుమార్ స్వామి, నరేష్ స్వామి, మఠం చంద్ర శేఖర్, బస్వరాజ్ స్వామి,మహా రుద్రయ్య స్వామి, శరణయ్య స్వామి, రాజ్ కుమార్ స్వామి, బస్వరాజ్ స్వామి,ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# హత్యనా ప్రమాదమా సంగారెడ్డిలో ఏఎస్ఐపైకి దూసుకెళ్లిన పోలీస్ వాహనం ప్రాణాలు కోల్పోయిన గోవింద్ నాయక్



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సంగారెడ్డి జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. విధి నిర్వహణలో ఉన్న ఒక ఏఎస్ఐ, తోటి సిబ్బంది నడుపుతున్న వాహనం ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయారు. మనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది ప్రమాదమా లేక కావాలని చేసిన హత్యా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. సంగారెడ్డి జిల్లా మనూర్ పోలీస్ స్టేషన్ దగ్గర అర్ధరాత్రి భయానక వాతావరణం నెలకొంది. స్టేషన్ ముందే ఏఎస్ఐ గోవింద్ నాయక్ పైకి పోలీసు వాహనం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించినతోటి సిబ్బంది ఆయన్ను ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు.అయితే, ఈ ఘటనపై ఏఎస్ఐ కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇది ప్రమాదం కాదని, పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన హత్య అని వారు వాదిస్తున్నారు.డ్రైవర్ రామారావు కావాలనే కక్షపూరితంగా వాహనాన్ని గోవింద్ నాయక్ పైకి ఎక్కించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ రామారావు అక్కడి నుండి పరారవ్వడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. ఈ ఘటనలో డ్రైవర్ పరారవ్వడం మరియు కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో పోలీసులు "అనుమానాస్పద మృతి" లేదా "హత్యాయత్నం" కోణంలో కేసును దర్యాప్తు చేసే అవకాశం ఉంది.

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం : మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఏప్రిల్ 14:-** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికిప్రభుత్వంచేపడుతున్నసంక్షేమపథకాలు,విద్యా,ఉపాధి అవకాశాలుఅంబేద్కర్ఆశయాలస్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లాషెడ్యూల్కులాలఅభివృద్ధిశాఖఅధికారిఅఖిలేష్రెడ్డి,స్థానికప్రజాప్రతినిధులు,వివిధకులసంఘాలనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నేరవేర్చాలి

**- మాజీ జడ్పీటీసీ స్వప్నభాస్కర్**



**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** మహనీయులు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని న్యాల్కల్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు స్వప్నభాస్కర్. ఈ సందర్భంగా జడ్పీటీసీ స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మహనీయులు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి అయన వేసిన బాటను మనం అనుసరించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతామని, దేశం స్వతంత్రం సాధించిన అనంతరం అట్టడుగు వర్గాల వారికి ఓటు హక్కు కల్పించి పాలకులను నేరుగా మనమే ఎన్నుకునే అవకాశం కల్పించిన ఘనత అయనదే అని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతిప్రవీణ్, సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి,మాజీ సర్పంచ్ లు శివ స్వామి, శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ,ఉప సర్పంచ్ ఆంజనే యులు, మెంబర్ లు కాశప్ప, దిలీప్, విష్ణు, ధన్యప్ప, మాక్సూద్, నాయకులు బసయ్య స్వామి, ఈసం పటేల్, భద్రు స్వామి, యూనూస్ ఖాన్, గ్రామ పెద్దలు రాంచందర్ పంతులు, అశోక్, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉమేష్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం

**- సర్పంచ్ ప్రియాంక రాజేందర్**

**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గంలోని కోహీర్ మండలం గురుజువాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... "ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి ప్రధాన కారణం అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగమే. సమాన అవకాశాలు, హక్కులు ప్రతి పౌరుడికి అందేలా చేసి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రజా స్వామ్యాన్ని గౌరవిస్తూ బాధ్యత గల పౌరులు గా ఉండడమే ఆయనకు నిజమైన ఘన నివాళి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, వార్డ్ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను పాటించాలంటూ ప్రతిజ్ఞ చేశారు.జై భీమ్" నినాదాలతో కార్యక్రమం మార్మోగింది. గ్రామంలో సామాజిక ఐక్యత, సమానత్వం పెంపొందించడంలో అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకమని నాయకులు తెలిపారు.



## ప్రపంచ మేధావి, సమ సమాజ కాంక్షి, రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఎమ్మార్పియస్ అధ్వర్యంలో స్థానిక ప్రదాన కూడలి వద్ద బాగారెడ్డి పల్లి కాలనీలో బాబా సాహెబ్ కు నివాళులు**



**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** అబ్రహంమాదిగఎమ్మెస్పీజిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...అంబేద్కరిజం అంటే కేవలం అయన గారి జన్మ.మరణ దినాలు కాదు నిర్వహించాల్సింది,ఆయన ఆశయాలను కోనసాగించటమే అయనకు మనమిచ్చే నివాలి.సమాజంలోని కుల వివక్షతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా తన ఆఖరి శ్వాస వరకు పోరాటం చేసి కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు బాబా సాహెబ్ గారు అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ మాదిగ, టింకు మాదిగ జహిరాబాద్ మండల అధ్యక్షులు, నిర్మల్ మాదిగ మొగుడంపల్లి మండల ఇన్చార్జ్, జీవన్, సుకుమార్, మనోజ్ శాలెం ప్రతాప్, బాలనరసింహులు, డింపుల్, కిట్టు, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పానగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**- ప్రతి సంవత్సరం విద్యార్థులకు నగదు కానుకలు**

**- పేద విద్యార్థులకు ఫీజులు భరిస్తామని హామీ**

**- అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి**

**జహీరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యం లో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, నీలి జెండాను లాలు, ఆశప్పలు కలిసి ఆవిష్క రించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. జయంతి సందర్భంగా గ్రామ ఉపాధ్యాయుడు బాల్ శెట్టి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 1000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.500 నగదు బహుమతులు అందజేస్తా మని ప్రకటించారు. రెవెన్యూ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంటే తాను స్వయంగా భరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచి రాజ్ కుమార్ స్వామి మాట్లాడుతూ.. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ వాహబ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకుడు నర్సిములు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖజూర (ఝీవం) యొక్క ఆరోగ్య ప్రయోజనాలు, సేవన పద్ధతి మరియు సరైన సమయం: పండించే విధానం అధిక లాభాలకు మన్నికైన చెట్లను ఎన్నుకోవాలి

**వ్యవసాయ అధికారులచే రైతులకు శిక్షణ.ఖర్జూర పండ్ల చెట్లను పెంచే విధానంపై అవగహన కలిగించాలి**







**కల్హే ర్. 14. ఏప్రిల్.ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సమశీతోష్ణస్థితికి అనుకూలమైన కొన్ని నెలల్లో ఎడారి పంటైన ఖర్జూర పండ్లను పండించడానికి అనువైన మార్గాలు ఎన్నుకొని ఇక్కడి రైతులకు మంచి శిక్షణ అవగాహన వ్యవసాయ అధికారులు వచ్చే కలిగించి అధిక దిగుబడులను పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం.ఖజూరలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా కలిగి ఉంటాయి, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని నివారిస్తాయి, గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి.ఇవి శక్తిని పెంచుతాయి, చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, ఎముకల బలాన్ని పెంచుతాయి మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.**సేవన పద్ధతి (ఎలా తీసుకోవాలి):**రాత్రి నీటిలో 4-8 ఖజూరలు నోటి వేసి, ఉదయం ఖాళీ కడుపుతో మసలి తాగడం ద్వారా జీర్ణక్రియ మెరుగవుతుంది మరియు శక్తి పెరుగుతుంది.దూధంలో ఖజూరలు మరిగించి తాగడం కఫ సమస్యలు, కిడ్నీ ఆరోగ్యానికి మంచిది.సాధారణంగా రోజుకు 3-7 ఖజూరలు తినడం సరిపోతుంది; బరువు పెరగాలనుకునేవారు రాత్రి నెయ్యితో తినాలి.డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.**సరైన సమయం (ఏ కాలంలో తీసుకోవాలి):**ఉదయం ఖాళీ కడుపుతో తినడం ఉత్తమం: తక్షణ శక్తి, జీర్ణక్రియ మెరుగుదల మరియు రోజంతా అలసట దూరం అవుతుంది.మధ్యాహ్నం అల్పాహారంగా లేదా వ్యాయామానికి ముందు తినవచ్చు.రాత్రి పడుకునే ముందు (బరువు పెరగడానికి) లేదా భోజనం తర్వాత స్వీట్‌గా.రోజుకు మితంగా తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి.ఖజూర్ పండ్లు (ఝీవం) ఆరోగ్య ప్రయోజనాలు, తీసుకోవడం మరియు పండించే విధానం గురించి:ఖజూర్ పండ్లలో ఫైబర్, ఐరన్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ దీ మరియు యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఇవి శక్తిని పెంచుతాయి, రక్తహీనతను నివారిస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి (కబ్జ తగ్గుతుంది), హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి, ఎముకల బలాన్ని పెంచుతాయి మరియు చర్మానికి మంచివి.ఎలా తీసుకోవాలి:పొద్దున ఖాళీ కడుపుతో లేదా అల్పాహారంతో 2-3 ఖజూర్ పండ్లు తినవచ్చు. మంచి శోషణ కోసం రాత్రి నీటిలో నానబెట్టి ఉదయం తినడం ఉత్తమం. మిల్క్ షేక్ లేదా స్మూతీలో కలిపి తీసుకోవచ్చు. డైరెక్ట్‌గా తినడం సులభం.ఎంత మొత్తంలో తీసుకోవాలి:రోజుకు 2-4 ఖజూర్ పండ్లు (సుమారు 40-100 గ్రాములు) సరిపోతాయి, ఇది 120 కేలరీలు అందిస్తుంది. బరువు పెరగాలనుకునేవారు 4 వరకు తినవచ్చు, కానీ డయాబెటిస్ లేదా బరువు సమస్య ఉంటే వైద్య సలహా తీసుకోవాలి. అధిక మొత్తం వల్ల కేలరీలు పెరిగి బరువు పెరగవచ్చు.ఆరోగ్యానికి లాభం:ఈ మొత్తంతో రోజంతా శక్తి, రక్తహీనత నివారణ, మంచి జీర్ణక్రియ, రక్తపోటు నియంత్రణ, ఎముకల బలం మరియు ఇమ్యూనిటీ పెరుగుతాయి. గర్భిణీలకు మరియు శక్తి లోపం ఉన్నవారికి ముఖ్యంగా మేలు.పండించే విధానం :ఖజూర చెట్లు 21-23 మీటర్ల ఎత్తుగా పెరుగుతాయి. పండ్లు పూర్తిగా పరిపక్వమైన 'డోకా' దశలో కోస్తారు. సాంప్రదాయకంగా చెట్టు ఎక్కి కట్‌లు కోస్తారు లేదా షేకర్ మెషీన్లు ఉపయోగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, నంద్యాల వంటి ప్రాంతాల్లో ఎకరానికి 76 మొక్కలు నాటి 5 సంవత్సరాల్లో 30 టన్నుల దిగుబడి వస్తుంది. పండించిన తర్వాత ఎండబెట్టి (ఘూహేరా) మార్కెట్ చేస్తారు.ఖర్జూరం తినడం వల్ల దుష్ప్రభావాలు అధిక మొత్తంలో తీసుకున్నప్పుడు మాత్రమే సాధారణంగా కనిపిస్తాయి. పరిమితంగా (రోజుకు 2-4) తీసుకుంటే సమస్యలు తక్కువ.ప్రధాన దుష్ప్రభావాలు:బరువు పెరగడం: అధిక కేలరీలు (ఒక్కొక్కటి 20-30 కేలరీలు) వల్ల ఊబకాయం పెరిగే అవకాశం.జీర్ణ సమస్యలు: ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా లేదా మలబద్ధకం తీవ్రమవుతాయి.డయాబెటిస్ రోగులకు: సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) రక్త చక్కెరను పెంచవచ్చు, కాబట్టి మితంగా తీసుకోవాలి.కిడ్నీ సమస్యలు: పొటాషియం అధికంగా ఉండటం వల్ల మూత్రపిండాలకు భారం.అలెర్జీలు: కొంతమందిలో చర్మ దద్దుర్లు, కళ్ల దురద, శ్వాస ఇబ్బంది లేదా ఆస్తమా తీవ్రత పెరగవచ్చు (సల్ఫైట్స్ వల్ల).గర్భిణీలు: అధికంగా తింటే జీర్ణ సమస్యలు రావచ్చు, వైద్య సలహా తీసుకోవాలి.సలహా: డయాబెటిస్, కిడ్నీ రోగాలు లేదా అలెర్జీ ఉన్నవారు వైద్యుడిని సంప్రదించి తీసుకోవాలి. నాణ్యమైన, ఫ్రెష్ ఖర్జూరాలు మాత్రమే ఎంచుకోండి.ఖర్జూరం (ఝీవం) అలెర్జీ లక్షణాలు సాధారణంగా ఆహార అలెర్జీల లక్షణాలు లాగానే కనిపిస్తాయి మరియు ఖర్జూరం తిన్న తర్వాత 30 నిమిషాలు నుండి 2 గంటల్లోగా ఏర్పడతాయి. ఇవి తేలికపాటి నుండి తీవ్రమైనవి వరకు ఉండవచ్చు.సాధారణ లక్షణాలు (గుర్తించడానికి):చర్మ సంబంధిత: దద్దుర్లు, ఎరుపు రంగు మచ్చలు, తీవ్రమైన దురద, వాపు (ముఖం, చేతులు, కళ్ళ చుట్టూ), పగుళ్లు లేదా చర్మం పొడిపోవడం.నోరు/గొంతు: నోరు లేదా గొంతులో దురద/మంట, పెదవులు/నాలుక వాపు, మింగడంలో ఇబ్బంది (గద్గద స్వరం).శ్వాసకోశ: ముక్కు కారడం/దిబ్బడం, తుమ్ములు, శ్వాస ఆడకపోవడం, ఛాతీ గట్టిపడటం.జీర్ణ సమస్యలు: కడుపు నొప్పి, వాంతులు, డయేరియా.తీవ్రమైన (అనాఫిలాక్సిస్): ముఖ్యంగా అపాయంలో ఉబ్బరం, శ్వాస ఆడకపోవడం, రక్తపోటు పడిపోవడం, మైకమ్ -- ఇది జీవిత బెదిరించే స్థితి, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.ఎలా గుర్తించాలి: ఖర్జూరం తిన్న తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే, ముఖ్యంగా మొదటిసారి లేదా పదేపదే జరిగితే అలెర్జీ అని భావించవచ్చు. సల్ఫైట్స్ (పరిపక్వత కోసం ఉపయోగించే రసాయనాలు) కూడా కారణం కావచ్చు. అలెర్జీ టెస్ట్ (స్కిన్ ప్రిక్ టెస్ట్) ద్వారా ధృవీకరించవచ్చు.సలహా: లక్షణాలు కనిపిస్తే ఖర్జూరం మానేయండి, యాంటీహిస్టమిన్ తీసుకోవచ్చు. తీవ్రమైతే డాక్టర్‌ను సంప్రదించండి. అలెర్జీ ఉన్నవారు ముందుగానే నివారించడం ఉత్తమం. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి రైతులకు ఖర్జూర పండ్లను పండించే శిక్షణ ఇచ్చి మంచి ఖర్జూరాలను పండించడానికి ఆస్కారం ఉంటుంది అనువైన భూమిని ఎంచుకొని దానికి తగ్గట్టు వ్యవసాయ అధికారులు వచ్చే శిక్షణ ఇప్పించి రైతులకు ఆదుకోవాలని కోరుచున్నారు రైతు రాజ్యం రైతు మేలు కొరకు కృషి చేయాలని రైతులు కోరుచున్నారు.

# రాయికోడ్ మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**రాయికోడ్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయికోడ్ మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,



గ్రామస్థులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి అంబేద్కర్ జీవితం, సందేశాలను ప్రజలకు వివరించారు. మండల వ్యాప్తంగా శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయి.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ సంగమేష్ పాటిల్

**మనూర్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**
మనూర్ మండలంలోని తోర్నల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ యోధుడు, మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ సంగమేష్ పాటిల్ ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే మహోత్తర విలువలను సమాజానికి సేవలు అందించిన మహానేత అంబేద్కర్ యొక్క ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయనచేసినకృషిచిరస్మరణీయమనికొనియాడారు. భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించి, ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసి మహనీయుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోర్నాల్ గ్రామంలో అంబేద్కర్



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేష్ పాటిల్, ఉప సర్పంచ్ అంబాజీ, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున పాటిల్, ఖలేద్, వైజ్యనాథ్, కుశప్ప, జగన్నాథ్ , నర్సింలు, రమేష్, నర్సారెడ్డి, గాళెప్ప మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# తరతరాల అణిచివేత పై సాధించిన విజయ ప్రతీక అంబేద్కర్

**- ఆ అడుగు ఒక విప్లవ ఆత్మగౌరవ కేకగా ప్రతిధ్వనించింది ప్రతి మనిషికి సమానత్వం దక్కలన్నదే ఆ పోరాట సందేశం**

**- ఆకాశమంతటి జ్ఞానం అవని లాంటి త్యాగం నా స్వేచ్ఛ నా స్వాతంత్రం నా స్వాభిమానం అంబేద్కర్**

**- నా అక్షరం నా ఆత్మ గౌరవం అంబేద్కర్**

**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):**
మంగళవారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా సిద్ధు రావణ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది అంబేద్కర్ గారి ఆశయ సాధనలో అనునిత్యం పోరాడటమే మా ఏకైక లక్ష్యంగా రాజ్యాధి కారమే మా అంతిమ లక్ష్యం. ఈ కార్యక్రమం లో తరతరాల అణిచివేత పై సాధించిన విజయ ప్రతీక అంబేద్కర్ ఆ అడుగు ఒక విప్లవ ఆత్మగౌరవ కేకగా ప్రతిధ్వనించింది. ప్రతి మనిషికి సమానత్వం దక్కలన్నదే ఆ పోరాట సందేశం. ఆకాశమంతటి జ్ఞానం అవని లాంటి త్యాగం నా స్వేచ్ఛ నా స్వాతంత్రం నా స్వాభిమానం అంబేద్కర్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు. అంటరాని వారు పాఠశాల లోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోనర్సింలు, బాలరాజ్, నరసింహ, దశరథ్, అశోక్ రఘుపతి రమేష్ బేగరి రాజన్న, నాగమయ్య సందీప్, కృష్ణ, శ్రీకాంత్, నాని, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.సి. పురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి.**



**రామచంద్రపురం (ఆర్.సి.పురం):**
భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు రామచంద్రపురంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు నేడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన పడిన తపనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆశయాలను గౌరవించడం ద్వారానే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన పద్మశాలి సంఘం

**జహీరాబాద్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ పద్మశాలి సంఘం ఘనంగా నివాళులు అర్పించింది. మంగళవారం స్థానిక మెయిన్ రోడ్డు లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు సమర్పించి నివాళులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 మధ్యప్రదేశ్లో మోవా గ్రామంలో జన్మించినారు చిన్నతనంలో ఆయన కుల వివక్షను ఎదుర్కొన్నారు ఆయన కోలంబియా విశ్వవిద్యాలయంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి అర్థశాస్త్రము న్యాయ శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్లు పొందారు. భారత రాజ్యాంగం కమిటీ చైర్మన్గా రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారు దళితుల హక్కుల కోసం నాయక్ బహిష్కృత భారతి వంటి పత్రికలను నడిపారు మహతి సత్యాగ్రహము వంటి ఉద్యమం చేశారు హిందూమతంలోని కుల వ్యవస్థను వ్యతిరేకించిన ఆయన 1956 లో బౌద్ధ మతాన్ని స్వీకరించారు ఆయనకు బాబాసాహెబ్ అని పిలుస్తారు 1990లో భారత ప్రభుత్వం ఉన్నతమైన భారతరత్నతో సత్కరించింది అని తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సోమ చంద్రశేఖర్, పగిడిమర్రి రాములు, శివరాం రమేష్, కొండా శివరాజ్, దార మధు (లక్కీ ), గద్దె వెంకటేశం, ఎన్నం రఘు, చిలేరి రాంచందర్, పెగడ శ్రీనివాస్, సగ్గం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళులర్పించిన గుద్దేటి ఆంజనేయులు, వారితో పాటు వీరస్వామి,సీనియర్ నాయకులు అంబేద్కర్ సభ్యులు ఉన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలతో యువత ముందుకు సాగాలని, అంబేద్కర్ మన అందించిన విలువైన వజ్రం రాజ్యాంగం అని రాజ్యాంగం ఆధారంగానే అందరం ఉన్నతంగా జీవనం సాగిస్తున్నామని వారు అన్నారు, అంబేద్కర్ ఆశయం ఆశయాలు గొప్పదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేత



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 15:**
వెల్దుర్తి గ్రామానికి చెందిన గుంటుకు దేవమ్మ కి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఎల్ఓసి మంజూర్ కావడం జరిగింది. ఎల్ఓసిని చెక్కును మంగళవారం అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల వారీగా ఇండ్ల గణనకు పక్కా ప్రణాళిక

**-వెల్దుర్తి మండల కేంద్రంలో ఇండ్ల గణన ప్రక్రియ పరిశీలన**

**-వెల్దుర్తి తహసిల్దార్ టి శ్రీనివాస్ చారి**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:**



డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్, తెలంగాణ మరియు మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెన్సెస్ 2027 కార్యక్రమంలొ భాగంగా ఇండ్ల లెక్కింపు గణన ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ (చార్జ్ ఆఫీసర్) శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెల్దుర్తి గ్రామంలోని ముఖ్య కూడళ్లను పరిశీలిస్తూ గణన పనులపై సమీక్ష నిర్వహించారు.ఇండ్ల లెక్కింపు కోసం గ్రామాన్ని ప్రత్యేక బ్లాకులుగా విభజించి, ప్రతి బ్లాక్‌కు మ్యాప్ (నక్షా) సిద్ధం చేసే ప్రక్రియ చేపట్టారు.గ్రామ జనాభా ఆధారంగా ఒక్కో ఎన్యూమరేటర్‌కు సుమారు 600 నుంచి 800 మంది వరకు కేటాయించే విధంగా ప్రణాళిక రూపొందించారు.ఈ గణన కార్యక్రమంలో మొత్తం 59 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్వైజర్లు పాల్గొంటూ సర్వే పనులను సమర్థంగా నిర్వహించనున్నారని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్జ్ ఆఫీసర్ శ్రీనివాస్‌తో పాటు ఎఎస్ఓ, గ్రామపంచాయతీ కారోబార్, రెవెన్యూ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా పని చేయాలి

**గైని దేవిదాస్. దళిత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

**అంటరానితనాన్ని రూపుమాపిన మహనీయుడు.. బి. పోచయ్య. మాజీ సర్పంచ్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు**



**కల్హే ర్. 14.ఏప్రిల్. శిప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన బాబాసాహెబ్ జయంతి ఉత్సవ సభను ఉద్దేశించి దళిత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గైని దేవిదాస్ మాట్లాడుతూ భారతదేశాన్ని గుర్తింపు తెచ్చిన మొట్టమొదటి దళిత నాయకుడు భారత రాజ్యాంగ కర్త దళిత ఉద్ధారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి నిర్వహించడం చాలా గొప్ప అవకాశం అని తెలిపారు. మాజీ సర్పంచ్ బూరుగుల పోచయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి చెప్పాలంటే ఎన్ని రోజులైనా ఆయన చేసిన సహాయ సహకారాలు గురించి చెప్పడానికి పెదవులు సమయం సరిపోవు. ఎన్నో అవమానాలను మరియు కుల వివక్షతో బాధపడి మన అందరిని ఒక తాటిపైకి తెచ్చిన మహానుభావుడు అని తెలిపారు. స్థానిక సర్పంచ్ కోడి గంగారం ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ కోడి గంగారాం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ ప్రతి ఒక్కరికి విద్యా. స్త్రీలకు విద్యపై పూర్తి శ్రద్ధ రిజర్వేషన్ స్త్రీ లను యొక్క ఉన్నత శిఖరాలను తీసుకెళ్లే ఆలోచనలతో అన్ని రంగాలలోసన్మానత్వాన్ని కలిగించిన మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ప్రతి ఒక్కరికి ఆదర్శ పోయాడు ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుకుల పోచయ్య ఉపసర్పంచ్. పెరుమాళ్ళ మహేష్. వార్డ్ సభ్యులు. సయ్యద్ ఫహీం.సర్దార్. బేగరి సాయిలు. పి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ తడగూరి సంగప్ప. ఎం. వీర్శెటీ. ఎల్లయ్య. బాబురావు.తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.ఖానపూర్. క్రిష్ణపూర్. ఇందిరానగర్. మహాదేవపల్లి. మాసనపల్లి.బీబీపేట్, మార్డి గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఊరు వాడ గ్రామము తేడా లేకుండా ప్రత్యేక ఒక్కరు రాజ్యాంగ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క జయంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ రకరకాల పాటలతో పాటల పాడి ఆయనను కీర్తించారు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని అందరూ కోరుకుంటున్నారు నేటి యువత కచ్చితంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను దిక్కు సూచిక చేసుకొని మంచి భవిష్యత్తుపై ప్రణాళికలు రచించడానికి మహానుభావుడు.

## ఆదర్శ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14 :**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం, గ్రామపంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అంబేద్కర్ సంఘం నాయకులు, పంచాయతీ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. గ్రామంలో జైభీమ్ నినాదాలు మార్మోగుతూ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఇందులో భాగంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అసమానతలు, అస్పృశత వంటి చెడు వ్యవస్థలను ఎదుర్కొని, సమాన హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పల్లెపాటి స్వామి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువత, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి వివోఏ, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరివాడు అన్నారు.. దేశ స్వాతంత్రం అనంతర కాలంలో ప్రపంచానికి ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించాడని తెలిపారు..బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి నిరంతరం అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి డాక్టర్



బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో అసూరి మురళీ పతులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఒకడు కాదు.. చరిత్రకి ఒక్కడు

- అణగారినవారికి రాజ్యాధికారం-కుల నిర్మూలనే.. అంబేద్కర్ స్ఫూర్తి
- అంబేద్కర్ కీర్తి అజరామరం.. అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం!
- అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు అంబేద్కర్
- భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి



అల్లాదుర్గం.. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యువజన సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూభారత రాజ్యాంగా శిల్పి,విప్లవ సూర్యుడు, యుగ పురుషుడు, మహామనిషి బాబాసాహెబ్ అంబేద్కర్ అనుగారిన వర్గాల కోసం నిరంతరం పాటుపడిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక అధికారాలు తెచ్చిన గొప్ప వ్యక్తిని అంటరానితనం నిర్మూలనకు అలుపెరుగని పోరాటం చేసిన యోధులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతికి అంబేద్కర్ గారి కృషిని వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.అన్ని రంగాల్లో వివక్షారహిత సామాజిక సమానత్వం కోసం వర్ణ, కుల, మత, లింగ భేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా, రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు, రేపటి తరాల్లో నిత్య చైతన్యం కలిగించేందుకు, శతాబ్దాల కాలంగా సామాజిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల ఆత్మగౌరవం ద్విగుణీకృతం చెందాలనే లక్ష్యంతోముందుకు సాగాలన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు మన రాజ్యాంగాన్ని చదవాలి. ఇవాళ హిందువులు భగవద్గీత చదివినట్టు,ఇతర మతాలవారు వారి వారి గ్రంథాలు చదివినట్టు ఈ భారత దేశ పౌరుడైన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రోజైతే రాజ్యాంగాన్ని చేతపట్టుకొని ఆ రాజ్యాంగంలో ఉన్నటువంటి హక్కుల గురించి అవగాహన కల్పించుకోగలుగుతాడో,ఆ రోజే సుఖంగా నిద్రపోగలుగుతాడు అని అన్నారు.ఎందుకంటే ఇవాళ ఈ దేశంలో ఉన్న చట్టాలపైన మనకు అవగాహన లేకపోతే, ఉన్నోనికి చుట్టాలుగా లేనోనికి చట్టాలుగా నడిచే పరిస్థితి మనం అనేక సందర్భాలలో చూస్తా ఉన్నాం. ఇవాళ అనేక సందర్భాలలో మనం మాట్లాడుకుంటుంనము వడ్డించేవాడు మనవాడు అయితేనే మన దగ్గరికి పథకాలు వస్తాయి, మన దగ్గరికి ప్రభుత్వం వస్తది. కాబట్టి ఈ దళిత బహుజన బిడ్డల చేతుల్లోకి రాజ్యాధికారం వచ్చిననాడే ఈ దేశం అనేది నిజమైన అభివృద్ధి పథంలో నడుస్తుంది గుర్తు చేస్తు అప్పుడే అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అని అన్నారు.అంతేకాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఈరోజు మహిళలకు కూడా సమాన హక్కులు రావడం జరుగుతున్నాయని అన్నారు. ఎంతో ఆలోచన చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చూపిన మార్గంలోనే ఈరోజు పార్లమెంట్లో 33% రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదం చేయడం జరుగుతుందని అన్నారు ఇవన్నీ జరగడానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని అన్నారు ఈరోజు మనమందరం ఎంతో వాక్స్వాతంత్ర్యంతో మాట్లాడుతూ ప్రజలను ఉత్తేజపడుస్తున్నామంటే ఆరోజు మాట్లాడే హక్కులకు కమిటీ చైర్మన్గా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉండి మనందరికీ మాట్లాడే అవకాశాన్ని కలిగించారని అంతే కాకుండా ఎందరో మహానుభావులు చేసిన సేవలకు ఈరోజు మనమందరము సుఖసంతోషాలతో ఉండగలుగుతున్నామని తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘల నాయకులు ఎంబరి లక్ష్మణ్, పోచందర్ ,రాములు ,సంగారి నరసింహులు, కిరణ్, వార్డ్ సభ్యులు పాండు, రేవంత్, మధుసూదన్, నాగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేదికగా రోడ్డు భద్రతపై డీఎస్పీ స్పష్టమైన ఆదేశాలు

### -సమాజ మార్పుకు యువతే దిక్సూచి




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:** వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం జైభీమ్ నినాదాలతో మార్మోగింది. ప్రజలు, యువత భారీగా పాల్గొని మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఆయన ఆశయాలను కొనియాడారు.అంబేద్కర్ చూపిన మార్గం విద్య, క్రమశిక్షణ, సమానత్వం ఇవే యువత భవిష్యత్తును నిర్మించే పునాదులు అని పేర్కొన్నారు.అనంతరం డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా యువతకు గట్టి సందేశం ఇచ్చారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా, జీవితాన్ని సరైన దిశలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రత, మంచి జీవన విధానంపై సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.సమాజంలో మార్పు తీసుకురావాలంటే ముందుగా మనలో మార్పు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జలాల్పూర్ సర్పంచ్ రంగి కృష్ణ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, గ్రామ ప్రజలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిఐ రంగాకృష్ణ ఎస్ఐ రాజు,గ్రామ సర్పంచ్ లావణ్య రవి, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధిక జ్యేష్ఠ మాసం

### మే 13 వరకే శుభకార్యములకు అవకాశం

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**



మే 13 వ తేదీ వరకు అన్ని రకములైన శుభకార్యములకు అవకాశం ఉన్నదని రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి. చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో తెలిపినారు.. తదుపరి ఒక నెల రోజుల పాటు అధిక జ్యేష్ఠ మాసం ఉన్నందున నిశ్చితార్థం , వివాహాలు, గృహప్రవేశములు, ఉపనయనాలు, అన్న ప్రాశన, అక్షరాభ్యాసం, తది తర శుభకార్యములు చేయకూడదు... తిరిగి ఒక నెల రోజుల అనంతరం నిజ జ్యేష్ఠ మాసం లో జూన్ 20 నుండి మళ్ళీ నెల రోజుల పాటు అన్ని రకాల శుభకార్యముల నిరభ్యంతరంగా చేసుకోవచ్చును.ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి తమ ఇంటి శుభకార్యములు తగు విధంగా రూపకల్పన చేసుకోవాలి అని ముందస్తుగా ప్రకటన గా గుడి. చంద్రశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.

## అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ



**అల్లాదుర్గం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. భారతరత్న రాజ్యాంగ నిర్మాత దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నూతన అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ నాయకులు సుజాత సాయికుమార్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మహనీయుడని , ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అయ్యే ఖర్చును సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టి రజిని కుమార్, ఉపాధ్యక్షులు మైలారం శ్రీకాంత్, తోపాటు అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ పల్లె బాలమణి,బ్యాగరి నర్సమ్మల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు,బ్యాగరి నర్సమ్మ కుమారుడు బ్యాగరి మైసయ్య,పల్లె బాలమణి కుమారులు పల్లె సాయిలు,పల్లె రమేష్ సహకారంతో ఏర్పాటు చేశారు, ఈ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా హాజరైన వేమారెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం స్కూల్ విద్యార్థులకు వాలీబాల్ నెట్టు,వాలీబాల్ అందజేశారు,కార్యక్రమంలో గ్రామ యువకులు,పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.వార్డ్ మెంబర్ నవీన్,బొల్లు శ్రీనివాస్ పర్యవేక్షణలో టోర్నమెంట్ నిర్వహణ జరిగింది.



## అంబేద్కర్‌కు నివాళి.. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ!

నర్సాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణ కేంద్రం చిల్డ్రన్స్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆపై ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.



అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్-అలైవ్' వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. సీఐ జాన్ రెడ్డి పర్యవేక్షణలో, ఎస్సై రంజిత్ రెడ్డి అధ్యక్షతన వహించి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అతివేగం అజాగ్రత్త ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దంతాన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14: శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,శ్రీ చింతల వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదగా కన్నారం శ్రీనివాస్,కన్నారం కుమార్,కన్నారం కృష్ణ,కన్నారం భాస్కర్,కన్నారం భూదయ్యలకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కుల్ల సిద్ధిరాములు,గ్రామస్తులు కుల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్లు రాజు పాటిల్, ఈశ్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మాధవరెడ్డి, నవిత, రాజు, రమేష్, సుధాకర్, జైపాల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14: శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతినిఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ కందె గారి ఆంజనేయులు,ఉప సర్పంచ్ అల్లం నరసింహులు ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగాఅంబేద్కర్ ఆశయాలనుస్మరించుకుంటూనాయకులుమాట్లాడారు. సమానత్వం,సామాజిక న్యాయం,విద్య ద్వారా అభివృద్ధి అనే లక్ష్యాలను సాధించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలనిసమాన హక్కులు ప్రతి పౌరుడికి అందాలి,అని నాయకులు అన్నారు,విద్యే సమాజ అభివృద్ధికి ప్రధాన ఆయుధం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు,రాజ్యాంగ విలువలను కాపాడాలి అని నాయకులు అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

### శేరిలా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14: వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల కోసం చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు స్వరంగా నిలిచి, వారికి హక్కులు సాధించిపెట్టిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

### -అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు నేతల పిలుపు



శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14: శివ్వంపేట మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగ శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోమారంలో మాధవరెడ్డి,సర్పంచ్ హేమావతి ఆంజనేయులు పలువురు నాయకులు,పెద్ద గొట్టుముక్కులలో స్థానిక సర్పంచ్ మోకాళ్ళ నవీన్,పిలుట్ల లో సర్పంచ్ మురళి,అంబేద్కర్ యూత్ సభ్యులు పలువురు ప్నాయకులు,కొంతాన్ పల్లిలో స్థానిక సర్పంచ్ విజయ వెంకట్రాంరెడ్డి పలువురు నాయకులు,దంతాన్ పల్లిలో గజేంద్రుల మమత నర్సింలు,గుండ్లపల్లిలో పెంజర్ల మమత నర్సింలు,కొత్తపేటలో స్థానిక సర్పంచ్ రాములు,ఉప సర్పంచ్ సార శేఖర్ గౌడ్,అల్లిపూర్ లో అంబేద్కర్ యూత్ సభ్యులు,మాజీ వార్డ్ మెంబర్ రాజు,అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయుని గుర్తు చేసుకుంటూ జై భీమ్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం,విద్య ప్రాముఖ్యతపై ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాయకులందరూ మాట్లాడుతూ,,అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ ఆశయాలతో పాటు భద్రత సందేశం

**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:**
తూప్రాన్ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక బస్ స్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ నరేందర్ గౌడ్ హాజరై ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంవల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరితో డీఎస్పీ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, "సురక్షిత ప్రయాణమే లక్ష్యం" అనే సందేశాన్ని బలంగా చాటి చెప్పారు. ఈ సందర్భంగా సిఐ రంగా కృష్ణ , ఎస్ఐ గంగారాజు మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నే బాను కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్, మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కూల్ మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు అంక్షా రెడ్డి, నాచారం ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, కౌన్సిలర్లు సత్య లింగం, జైపాల్ నాయక్, రాధాకుమారి, రాములు, అయిలేష్ యాదవ్, అలాగే కాంగ్రెస్ నాయకులు కోడిప్యాక నారాయణ గుప్తా, రామునిగారి నాగరాజు గౌడ్, బొడ్డు వేణు, మామిళ్ళ కృష్ణ, పెంటర్ శ్రీనివాస్, అనిల్ కుమార్, సర్గాల నర్సింలు, శ్రీనివాస్ సామల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అంబేద్కర్

**గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్, ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:**
వెల్దుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడని తెలిపారు. అణగారిన వర్గాలకు స్వరం ఇచ్చి, వారికి హక్కులు సాధించిపెట్టిన గొప్ప నాయకుడిగా ఆయనను కొనియాడారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి దేశానికి శాశ్వత మార్గదర్శకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు, విద్య, క్రమశిక్షణ, సమానత్వం ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అసమానతలు తొలగించి సమానత్వ సమాజం నిర్మించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మెరిసిన గుండ్లపల్లి ఆణిముత్యం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:**
శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ మొన్న వెలువడిన ఇంటర్ ఫలితాలలో బైపిసిలో 1000 మార్కులకు గాను 992 మార్కులతో స్టేట్ 5 ర్యాంక్ తెచ్చుకొని తోటి విద్యార్థులకు విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు,ఈ సందర్భంగా గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహులు,మహేష్ యాదవ్ ను అభినందించి శాలువాతో సత్కరించారు, ఇదేవిధంగా ఇంటర్ ఫస్టియర్ లో మంచి మార్పు సాధించిన పెంజర్ల రకేష్ యాదవ్,బోల దీక్షిత,గరు పెంజర్ల వరుణ్ యాదవ్,తాళ్ల వెంకటేష్ గౌడ్,లను అభినందించారు,ఇకముందు కూడా లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్యసాధన కృషి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్,ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ,వార్డ్ మెంబర్స్ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,బోల సదానందం,ఇందూరు మంజుల రాజు,ఎల్కంటి వినోద్ కుమార్,చిట్టబోయిన శంకర్ యాదవ్,బజారి శ్రీనివాస్ రెడ్డి,కోమటి కిష్టయ్య,మస్కూరి దుర్గయ్య,నాగులపల్లి నర్సింలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థ బలోపేతం చేయాలి: టీఎస్ యూటీఫ్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:**
అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థ బలోపేతం చేయాలని టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్ జాదవ్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా టీఎస్ యూటీఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్ జాదవ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దేశంలోని బాలలందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యలో అసమానతలను పెంచే విధంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానం (ఎన్.ఇ.పి 2020)ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ చేసే విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. అంటరానితనం నిర్మూలన, సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చూపిన మార్గంలోనే ప్రభుత్వాలు నడవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, పరిశ్రమలను జాతీయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు బి. ఏసప్ప, నరసయ్యతో పాటు, నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, జ్యోతి లింగం, రాములు, నర్సింలు, దత్తురాం, కసగళ్ల రవికుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగయ్య, మారుతి, గంగమోహన్, మారుతిరావు, విజయ్ పాల్, సునీల్, అశోక్, సతీష్, సామెల్ తదితరులు హాజరయ్యారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**



**తొర్రూరు, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను తెలంగాణ ప్రాంత ప్రజా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ ఆర్థిక వేత్త, న్యాయవాది, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారన్నారు.1990 లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, మోడల్ స్కూల్ జిల్లా కో కన్వీనర్ లక్ష్మణ్, నెల్లికుదురు మండల అధ్యక్ష కార్యదర్శులు కొండ సుధాకర్, చెన్నోజు కళ్యాణ్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు హరిబాబు, పెద్దవంగర మండలప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, నర్సింహులపేట అధ్యక్షులు మహాదేవుని వీరేశం, జిల్లా టెక్నికల్ వింగ్ కన్వీనర్ బాల లింగం, మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి సిరిపాటి రాజేంద్ర, గూడూరు మండల కో కన్వీనర్ లింగాల మణి ,గుజరాతి శివకుమార్, గంధం వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

**డోర్నకల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:-**
డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని దళిత రత్నం అధ్యక్షులు బండ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వేడుకలలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎస్ఐ వంశీదర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ వంశీదర్, మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలు తొలగించడానికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం కల్పించే గొప్ప పత్రంగా నిలిచిందని తెలిపారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను అంబేద్కర్ జీవితాంతం ప్రోత్సహించారని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా యువత బైక్‌పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్,ఉప సర్పంచ్ మోనికా రామకృష్ణ, బండ్ల కాంతి కిరణ్, శాంతి కిరణ్, రామకృష్ణ, పాండు రంగయ్య,బిక్షం,గుగులోత్ ఉపేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సేవకు గుర్తింపుగా దళిత సేవారత్న అవార్డులు

**అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక సత్కారం-కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:**
మెదక్ కలెక్టరేట్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కలిసి దళిత సేవారత్న అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా తూప్రాన్ మాజీ మున్సిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కి దళిత సేవారత్న అవార్డును ప్రదానం చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అలాగే మాల మహానాడు నాయకులు సామల అశోక్ కుమార్, సర్గాల నర్సింలు కు కూడా సేవారత్న అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు.ప్రజల సేవలో అంకితభావంతో పనిచేసిన వీరికి లభించిన ఈ గౌరవం తూప్రాన్ ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... సమాజ సేవను గుర్తించి ప్రభుత్వం ఇలాంటి గౌరవాన్ని అందించడం ఎంతో ఆనందంగా



ఉందని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్

**= కౌడిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్**

**- కౌడిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని హామీ**

**- కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ, ఘన నివాళులు**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్14:**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కౌడిపల్లి సర్పంచ్, మండల ర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని రస్కరించుకుని మండల పరిధిలోని సలావత్ పూర్ గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి పేదల పక్షాన నిలిచిన మహనీయుడని కొనియాడారు. అలాంటి మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.దళిత సంఘాల నేతల విజ్ఞప్తి మేరకు కౌడిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తన వంతు సహకారం ఒదిస్తానని హామీ ఇచ్చారు.దళిత సంఘాల నాయకులు సంజీవ్,




ఊరట్ల శివ, కూకుట్లపల్లి సర్పంచ్ కుమార్, మాట్లాడుతూ అంబేద్కర్ దళితుల తలరాతలు మార్చిన మహనీయుడని పేర్కొన్నారు. కౌడిపల్లిలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, మహమ్మద్ నగర్ మాజీ ఉపసర్పంచ్ ఫారుక్, వార్డు సభ్యులు, యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వరరావు మేస్త్రి, రాగుల భూమయ్య పటేల్, బచ్చలి నాగరాజు, రమేష్ గౌడ్, సంగప్ప, అశోక్ నాయి, వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో అలరించిన 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం'

**గురువులకు ఘనంగా సన్మానం చేసిన విద్యార్థులు**

**కొత్తగూడ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :**
కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండ్రపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపీపీఎస్ ) ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఏళ్ల క్రితం ఇదే పాఠశాలలో చదువుకుని, ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకే వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఈ కార్యక్రమం కేవలం కలుసుకోవడానికే పరిమితం కాకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పట్ల కృతజ్ఞత చాటుకోవడానికి వేదికైంది. పాఠశాల ఉపాధ్యాయులు జాటోత్ జుమ్మ్యాలాల్ మరియు బాదావత్ సరియాలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో వారిని గౌరవించి, తమ ఎదుగుదలలో ఉపాధ్యాయులు



పోషించిన పాత్రను ఈ సందర్భంగా విద్యార్థులు కొనియాడారు.